క్లుప్తంగా

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన

రఘునాథపల్లి: మండలంలోని లక్ష్మీతండా, సోమయ్యకుంటతండా గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాసులు మంగళవారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఇసుక, ఇతర సమస్యలు వారిని అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ కార్యదర్శులచే నిర్మాణం పనుల ఫొటోలను ఆన్‌లైన్ చేయించుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ సలహాలు, సూచనలు ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీఓ ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు సంధ్య, మౌనిక ఉన్నారు.

రెడ్డి సామాజిక వర్గ సంక్షేమానికి కృషి



పాలకుర్తి టౌన్: ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి సామాజికవర్గ సంక్షేమానికి తోడ్పాటు అందిస్తానని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎన్‌ఆర్‌ఐ ప్రముఖ కార్డియాలజిస్ట్ హనుమండ్ల రాజేందర్‌రెడ్డి, ఝాన్సీరెడ్డి దంపతులు, కుమారుడు రాజా రామోహన్‌రెడ్డిని తెలంగాణ రెడ్డి సంఘం అధ్యక్షుడు గోపు జయపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ తాను పేదరికం నుంచి వచ్చిన వాడిని అని, నిరుపేద విద్యార్థులకు సహకారం అందిస్తామని తెలిపారు. రెడ్డి సంఘం రాష్ట్ర సలహాదారు రావుల నర్సింహారెడ్డి, నల్ల రాజిరెడ్డి, సంఘం మండల అధ్యక్షుడు తమ్మడపల్లి రాంరెడ్డి, వీరన్న , ఆర్.రణధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

అసంపూర్తి బ్రిడ్జితో అవస్థలు

జనగామ రూరల్: గానుగుపహాడ్, చీటకోడూర్ బ్రిడ్జి నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు, వాహనదారులు అవస్థలు పడుతున్నారని సీపీఎం మండలకార్యదర్శి బోడ నరేందర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ వద్ద బ్రిడ్జి నిర్మించాలని చేపడుతున్న దీక్షలకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. అసంపూర్తి బ్రిడ్జి నిర్మాణంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. వెంటనే నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్, కూరాకుల శ్రీను, పోత్కనూరి ఉపేందర్, పాల్గొన్నారు.


'ఝాన్సీరెడ్డిపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తాం'



మట్లాడుతున్న హరిప్రసాద్

పాలకుర్తి టౌన్: నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవడానికి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డిపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని కాంగ్రెస్ నాయకుడు, తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ గంగు కృష్ణమూర్తి నివాసంలో అసమ్మతి నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వలస వచ్చిన వారికే ఝాన్సీరెడ్డి ప్రాధాన్యం ఇస్తుందని, దీంతో అసలైన కాంగ్రెస్ నాయకులు నిరాశ, నిస్పృహకు గురవుతున్నారన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులకు తగిన గుర్తింపు లేదని అన్నారు. హనుమాండ్ల తిరపతిరెడ్డి, నిరంజన్ రెడ్డి, గంగు కృష్ణమూర్తి, మల్లేష్ పాల్గొన్నారు.

ఇన్‌స్ట్రక్టర్ నియామకం



ఇన్‌స్ట్రక్టర్‌కు దాతలు అందించిన వేతనం ఇస్తున్న హెచ్‌ఎం పర్వేజ్

జఫర్‌గఢ్: కూనూరు హైస్కూల్‌లో క్రీడాభివృద్ధి కోసం దాతల సహకారంతో నియమించిన పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్‌కు ముందస్తు గౌరవ వేతనంగా రూ.6 వేలను హెచ్‌ఎం పర్వేజ్ అందజేశారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వాలీబాల్, షూటింగ్ బాల్ శిక్షణ కోసం స్థానిక ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్, పాఠశాల క్రీడా కమిటీ చీఫ్ అడ్వైజర్ నాగమల్ల అశోక్ కుమార్ ఆధ్వర్యంలో డిసెంబర్ 2025 వరకు ప్రతీ నెల ఇన్‌స్ట్రక్టర్‌కు రూ.6వేలు ఇచ్చేందుకు అంగీకరించారు. అలాగే కోనాయచలం గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి చందా సాంబరాజును పీడీకి అసిస్టెంట్‌గా వ్యవహరించేందుకు నియమించారు. సీనియర్ స్కూల్ అసిస్టెంట్ రామ్మూర్తి, స్టాఫ్ సెక్రెటరీ రమేశ్ బాబు పాల్గొన్నారు.

అన్నదాతల ఆశలు ఆవిరి

- నీరు లేక వెలవెలబోతున్న చెరువులు, కుంటలు
- బీడు భూములుగా మారుతున్న పంట పొలాలు

జఫర్‌గఢ్: వానాకాలం ప్రారంభమై రెండు నెలలు గడిచిపోతున్నా ఇప్పటి వరకు మండలంలో సరైన వర్షపాతం నమోదు కాలేదు. ఓ వైపు ముఖ్య కార్తెలన్నీ ఒక్కొక్కటికిగా వెళ్లిపోతుండడం.. మరోవైపు నీరు లేక చెరువులు కుంటలు వెలవెలబోతుండడంతో ఖరీఫ్ సాగుపై రైతులు పెట్టుకున్న ఆశలు ఆవిరైపోతున్నాయి. జఫర్‌గఢ్ మండలం మెట్ట ప్రాంతం కావడంతో ఇక్కడి రైతులు ఎక్కువగా చెరువులు, కుంటలపై ఆధారపడి పంటలు సాగు చేస్తారు. వీరిలో ఎక్కువశాతం చిన్నసన్నకారు రైతులే ఉన్నారు. మొత్తం మండలంలో 13 చెరువులతో పాటు చిన్నవి పెద్దవి కలిపి 88 కుంటలు ఉన్నాయి. వీటి పరిధిలో 950 హెక్టార్లకు పైగా వరి పంట సాగు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు చెరువులు, కుంటలలోకి నీరు రాలేదు. అడడాదడపా కురుస్తున్న వర్షాలకు కేవలం కుంటల్లో మాత్రమే కొద్ది పాటి నీరు వచ్చి చేరింది. గత ఏడాది అలస్యంగానైనా వర్షాలు కురియడంతో చెరువులు, కుంటలు నిండాయి. వీటి కింద రైతులు వరి పంటను పండించారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా పోయింది. బోరు బావుల కింద తక్కువ స్థాయిలోనే రైతులు వరి పంటను సాగు చేస్తున్నారు. మండలంలోనే 850 ఎకరాల ఆయకట్టుతో ఉన్న జఫర్‌గఢ్ పెద్ద చెరువులోకి సరైన వర్షాలు లేని కారణంగా చుక్క నీరు రాలేదు. దీంతో ఈ చెరువు కింద ఉన్న భూములు వరి సాగుకు నోచుకోక బీడు భూములను తలపిస్తున్నాయి. మరి కొద్ది రోజుల పాటు వర్షబావ పరిస్థితులు ఇదే విధంగా ఉంటే చెరువులు, కుంటలు నిండడం ఏమో కాని బోరు బావుల కింద సాగు చేసిన పంటలు కూడా చేతికి అందడం కష్టమేనని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.



జఫర్‌గఢ్ పెద్ద చెరువు కింద బీడు భూమిగా మారిన పంట పొలం

మూడున్నర ఎకరాల భూమి బీడుగా మారింది



సరైన వర్షాలు లేక చెరువులు, కుంటలల్లో, బోరు బావిలో నీరు లేక మూడున్నర ఎకరాల భూమి బీడుగా మారింది. ఇప్పటి వరకు అడపా దడపా వర్షాలు కురుస్తున్నాయి తప్ప భారీ వర్షాలు కురియలేదు. ఇదే పరిస్థితి కొనసాగినట్లయితే రైతులు గడ్డు పరిస్థితి ఎదుర్కోవాల్సి వస్తుంది.

– భూక్య బాలాజీనాయక్, రైతు, టీబీతండా

బోరు బావుల్లో తగ్గిన నీటి మట్టం



కొద్ది పాటి వర్షాలతో చెరువులు, కుంటలలోకి నీరు రాలేదు. దీంతో బోరు బావుల్లో కూడా నీటి మట్టం రోజు రోజుకూ తగ్గిపోతుంది. దీంతో రెండు ఎకరాలకు గాను ఎకరం నాటు వేసేందుకు దుక్కులు దున్నాను. ఇప్పటికైనా భారీ వర్షాలు కురియాలి, లేకుంటే ఉన్న పంట కూడా చేతికి రావడం కష్టం.

– తోట రమేశ్, రైతు, వడ్డెగూడెం

ఎస్‌ఆర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ: జనగామ ప్రభుత్వ వైద్య కళాశాలలో సీనియర్ రెసిడెంట్ (ఎస్‌ఆర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నాగమణి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైద్య కళాశాల పరిధిలోని వివిధ కేటగిరీల్లో గౌరవ వేతనంతో కూడిన 28 ఖాళీలు ఉన్నట్లు స్పష్టం చేశారు. ఉద్యోగాల భర్తీకి ఈ నెల 12న చంపక్‌హిల్స్ ఎంసీహెచ్ ఆస్పత్రి రెండవ అంతస్తులోని ప్రిన్సిపాల్ కార్యాలయంలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంటర్వ్యూ నిర్వహిస్తామన్నారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.జీఎంసీ.జనగామ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫార్మెట్‌ను డౌన్‌లోడ్ చేసుకుని అర్హత సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు..

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పోచయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని, 10వ తేదీ చివరితేదీగా పేర్కొన్నారు. ఎస్ఎస్‌సీ ఉత్తీర్ణులైన విద్యార్థుల కోసం పాలిటెక్నిక్ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో ఈనెల 11న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. సివిల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, మొత్తం 11 సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ఉంటుందన్నారు. పూర్తి వివరాల కోసం 9010222168, 9492297524 నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

వైభవంగా అష్టదళ పాద పద్మారాధన పూజ

చిల్పూరు: బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం భక్తజన సందోహం నడుమ ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు–కిరణ్మయి దంపతుల ఆధ్వర్యంలో అష్టదళ పాద పద్మారాధన పూజ వైభవంగా నిర్వహించారు. భక్తుల సమక్షంలో 108 బంగారు పుష్పాలు, వెండి పాదపద్మంతో అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ లక్ష్మీప్రసన్న, వీరన్న, హరిశంకర్, ధర్మకర్తలు రమేష్, బుచ్చయ్య, రాజశేఖర్, రత్నాకర్‌రెడ్డి, భక్తులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో శ్రావణ మాస పూజలు

జనగామ రూరల్: శ్రావణమాసం పురస్కరించుకుని పట్టణంలోని బాలాజీనగర్ ఆలయంలో మంగళవారం రేణుకా ఎల్లమ్మ తల్లి.. మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయ పూజారి మారుపాక శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో అమ్మవారిని గాజులతో అలంకరించగా మహిళలు ప్రత్యేక పూజలు చేశారు.



జనగామ రూరల్: పూజలు చేస్తున్న మహిళలు

అభిషేకం

చిల్పూరు: మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట వద్ద ఉన్న రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంలో శ్రావణ మాసం పురస్కరించుకుని అర్చకులు రవీందర్‌శర్మ వేద మంత్రాల నడుమ గౌడ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి అలంకరణ, అభిషేకం నిర్వహించారు. గౌడ సంఘం అధ్యక్షుడు మాచర్ల శ్రీనివాస్, గుడి చైర్మన్ గణగోని రమేష్, రాములు, వెంకన్న, నారగోని శ్రీనివాస్, మాచర్ల ప్రవీణ్, రాజు, గొల్లపల్లి సారయ్య పాల్గొన్నారు. అనంతరం గొల్లపల్లి సారయ్య–స్వర్ణలతలు ప్రసాద వితరణ చేశారు.



అభిషేకంలో పాల్గొన్న గౌడ సంఘం నాయకులు

ఉపాధి పనులను పారదర్శకంగా చేపట్టాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పారదర్శకంగా చేపట్టాలని సోషల్ ఆడిట్ డీఆర్‌పీలు రాఘవేంద్ర, కరుణాకర్ అన్నారు. ఉపాధి హామీ పథకం పనులపై మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న సోషల్ ఆడిట్‌లో భాగంగా మంగళవారం పాంనూర్, విశ్వనాథపురం, రంగరాయగూడెం, కొత్తపల్లి, ఛాగల్లులో గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు, ఈజీఎస్ అధికారుల సమక్షంలో సోషల్ ఆడిట్ నిర్వహించారు. డీఆర్‌పీలు మాట్లాడుతూ ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025వరకు గ్రామాల్లో చేపట్టిన ఉపాధి పనులను పరిశీలించినట్లు తెలిపారు. ఈజీఎస్ ఏపీఎం ప్రేమయ్య, కార్యదర్శులు సంతోష్‌నాయక్, సునీల్, ఇర్ఫాన్, కారోబార్ కందాలోజు రాజు పాల్గొన్నారు.

బోనాల వేడుకలు



కొడకండ్ల: మండలకేంద్రంలో మంగళవారం బోనాల వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మండలకేంద్ర ప్రజలు తమ ఆరాధ్యదైవంగా భావించే కాలభైరవస్వామి, ముత్యాలమ్మలకు ఉదయం నుంచే మొక్కులు సమర్పించారు. సాయంత్రం మహిళలు బోనాలు ఊరేగింపుగా తీసుకొని వెళ్లి ముత్యాలమ్మకు మొక్కులు చెల్లించారు. ఈ వేడుకల్లో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పాల్గొని బయ్యన్నస్వామి, ముత్యాలమ్మకు పూజలు నిర్వహించారు.

నివాళి

దేవరుప్పుల: మండలంలోని రామరాజుపల్లికి చెందిన కాంగ్రెస్ మహిళా నాయకురాలు ఉప్పునుతుల హంసమ్మ మృతి చెందింది. కాగా, మంగళవారం కాంగ్రెస్ మండల నాయకులు ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. విజయ డెయిరీ జిల్లా చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి, జిల్లా కార్యదర్శి తోటకూరి పాండు కృష్ణ, ఓడపల్లి రవీందర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేష్ ఉన్నారు.

సంతాపం

బచ్చన్నపేట: వంగసుదర్శన్‌రెడ్డినగర్ గ్రామానికి చెందిన గొడుగు సంపత్(25) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబాన్ని మంగళవారం మాజీ సర్పంచ్‌లు కోనేటి స్వామి, చవాన్ నరేశ్, స్నేహితులు తదితరులు పరామర్శించి సంతాపం తెలిపారు.

విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్(టీఎస్‌ఈఈయూ)–327 ట్రాన్స్‌కో విభాగం నిబంధనలకు లోబడి విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోట అశోక్ అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లిలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఇటీవల హనుమకొండలోని టీఎస్‌ఈఈయూ కార్యాలయంలో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా తాను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనట్లు తెలిపారు. తనపై నమ్మకంతో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేసిన తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 యూనియన్ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్, రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం ఐలేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పార్టీ బలోపేతానికి పాటుపడాలి

జఫర్‌గఢ్: గ్రామ స్థాయిలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు అంకితభావంతో పాటుపడాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్‌గౌడ్ కోరారు. జఫర్‌గఢ్, తీగారం, సూరారం, రఘునాథపల్లి, తిమ్మాపూర్ గ్రామాల్లో బూత్ స్థాయి కమిటీల పునర్నిర్మాణంపై ప్రత్యేక సమావేశాలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జఫర్‌గఢ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నాగేష్‌గౌడ్ మాట్లాడారు. ఈ సమావేశంలో సురేష్‌గౌడ్, మారపల్లి రవి, పల్లె సంతోష్‌గౌడ్, తిరుపతి, రామరాజు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాజవరంలో ఇంటింటికి బీజేపీ

చిల్పూరు: రాజవరం గ్రామంలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని పార్టీ మండల అధ్యక్షుడు గంటి ఉపేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కన్నెబోయిన అశోక్, అనీల్‌కుమార్, వంశి, రాజు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



జఫర్‌గఢ్: కరపత్రం ఆవిష్కరిస్తున్న నాగేష్‌గౌడ్

విజయవంతం చేయండి

పాలకుర్తి టౌన్: ఈనెల 7వ తేదీన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రాంచందర్‌రావు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేశ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నియోజవర్గ స్థాయి మండల అధ్యక్షులు, ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీమాన్, పార్టీ అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు శిశువుకు శ్రేయస్కరం

చిల్పూరు: తల్లిపాలే శిశువుకు శ్రేయస్కరమని ఎంఈఓ దాసరి గోవర్ధన్ అన్నారు. మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు గుర్రం నీన, సట్ల కవితల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ శిశువుకు అవసరమైన పోషకాలు తల్లిపాలలోనే ఉంటాయని అన్నారు. ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కన్నయ్య, ఉపాధ్యాయులు, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్: తల్లిపాలు శిశువుకు ఎంతో శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ అనిత పేర్కొన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జఫర్‌గఢ్, కూనూర్ గ్రామాల్లోని ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం భాస్కర్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఇప్పలకుంటతండాలో..

పాలకుర్తి: తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని మల్లంపల్లి, ఇప్పలకుంటతండాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ మల్లీశ్వరీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, అంగన్‌వాడీ టీచర్లు, కోమల, శ్రావణి, స్వర్ణలత, ఆయాలు పాల్గొన్నారు.



చిల్పూరు: తల్లిపాల వారోత్సవ ర్యాలీలో ఎంఈఓ గోవర్ధన్, అంగన్‌వాడీలు

ముర్రుపాలు తాగించాలి

కొడకండ్ల: శిశువుకు ముర్రుపాలు పట్టించాలని తద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరళ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా రంగాపురం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



పాలకుర్తి: ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

దేవరుప్పుల: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పొట్టి గుట్టతండా, దేవునిగుట్ట తండాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. పంచాయతీ సెక్రెటరీ ప్రశాంత్, టీచర్లు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లకు టీఎన్జీవోస్ ధర్నా



ఢిల్లీలో జరిగిన మహాధర్నాలో జనగామ టీఎన్జీవోస్ ప్రతినిధులు

జనగామ: తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి కోరుతూ ఢిల్లీలో తలపెట్టిన మహా ధర్నాలో జనగామ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు మేరకు రాష్ట్ర టీఎన్జీవోస్ యూనియన్ సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ఆదేశాలతో ఆ సంఘ జిల్లా యూనియన్ చైర్మన్ ఖాజా షరీఫ్ ఆధ్వర్యంలో మహా ధర్నాలో పాల్గొన్నారు. రాష్ట్రంలో కుల గణన ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిచడంతో అన్ని వర్గాలకు రాజకీయ ఎదుగుదల, అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. మహా ధర్నాలో సంఘ జిల్లా కార్యదర్శి పెండెల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగ బ్రహ్మాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పేర్వారం ప్రభాకర్, సాంస్కృతిక కార్యదర్శి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న యాదగిరి

పాలకుర్తి: ఈనెల 13వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనునన దివ్యాంగుల సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు చెరుపెల్లి యాదగిరి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని గూడూరు, బమ్మెర గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. దివ్యాంగులకు రూ.6వేలు, వితంతువులు, వృద్ధులకు రూ.4వేల పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుమార్, బోడ సునీల్ నాయకులు పాల్గొన్నారు.

దేవరుప్పుల: సమస్యల సాధన కోసం ఈ నెల 13న హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో పద్మశ్రీ మంద కృష్ణ తలపెట్టిన దివ్యాంగుల మహాగర్జన సభను విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గడ్డం సోమరాజు పిలుపునిచ్చారు. మండలంలోని పెద్దమడూరులో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. అనంతరం పెద్దమడూర్ నూతన కమిటీ అధ్యక్షుడిగా నాగిళ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా మొటిక సంపత్,ప్రధాన కార్యదర్శిగా నీలమ్మ, కార్యదర్శి నర్సిరెడ్డి ఎన్నికయ్యారు. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'కొత్త రేషన్ కార్డులు అందించిన ఘనత కాంగ్రెస్‌దే'



కొత్తరేషన్ కార్డులు అందజేస్తున్న నాయకులు

చిల్పూరు: గత ప్రభుత్వాలు రేషన్ కార్డులు అందిస్తామని హామీలు ఇచ్చాయే తప్ప అది అమలుకు నోచుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు అందజేసిందని ఘనత కాంగ్రెస్ పార్టీదేనని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి వేణు అన్నారు. కొండాపూర్ గ్రామంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసి మాట్లాడారు. ఉప్పరి గణేష్, రాజకొంరయ్య, వెలిశాల కనుకయ్య, గాలి రాజు, పురుమాని కృష్ణ, అజుమియా, పుట్ట రాజు, గట్టయ్య, రమేష్, సమ్మయ్య పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను నిలువరించాలి



ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

దేవరుప్పుల: వాగు పరివాహక ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పేరిట మండలేతర ప్రాంతాలకు కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణా దందాను నిలువరించాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్‌రామిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండల తహసీల్ ఎదుట బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ ఆధ్వర్యంలో ధర్నా చేసి తహసీల్దార్ ఆడెపు అంజాక్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల యూత్ అధ్యక్షుడు బానోత్ నవీన్ నాయక్, మండల నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి, ఏల సుందర్ పాల్గొన్నారు.

'కార్మికుల పక్షాన పోరాడుతాం'


బచ్చన్నపేట: భవన నిర్మాణ రంగాల సంఘం కార్మికుల పక్షాన పోరాడుతుందని ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు గందమల్ల కిష్టయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికుల భవనం వద్ద సంఘం 22వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికుడు బతికున్నంత కాలం లేబర్ కార్డును కొనసాగించాలని, 50 సంవత్సరాలు నిండిన వారికి రూ. 5వేల పెన్షన్ ఇవ్వాలని, ఈఎస్ఐ హాస్పిటల్ సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే భవన కార్మికుడు పెనిమెల్లి కిష్టయ్య మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 3వేల సాయం అందజేశారు. కార్యక్రమంలో రాగిరు సత్యనారాయణ, అల్వాల రాజు, కొల్లూరు రామచంద్రం , దేవరకొండ వెంకటయ్య, పెనిమెల్లి నర్సయ్య పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న కిష్టయ్య

రఘునాథపల్లి చెరువులోకి గోదావరి జలాలు

రఘునాథపల్లి: మండల కేంద్రానికి చెందిన శనిగచెరువులోకి మంగళవారం గోదావరి జలాలు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో అశ్వరావుపల్లి రిజర్వాయర్ ద్వారా పైపులైన్ వేసి చెరువులోకి సాఫీగా నీరు వచ్చేలా పనులు పూర్తి చేయడంతో గోదావరి జలాలు చేరుకున్నాయన్నారు. 15 రోజులలో రఘునాథపల్లి చెరువును నింపనున్నట్లు వారు పేర్కొన్నారు. జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎండీ బాషుమియా, గాదె మహేందర్‌రెడ్డి, కడారి రవి, శాడ కుమార్ తదితరులు ఉన్నారు.



పైపులైన్ పనులు పూర్తి చేయిస్తున్న రాంబాబు, రవిగౌడ్ తదితరులు